పేదల పక్షపాతి సీఎం జగన్


క్యాంపు కార్యాలయంలో కొత్త పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే నాని


రాణినగర్‌లో కొత్త పింఛన్‌దారులతో చిరంజీవి, మున్నుల జాన్


కొత్త పెన్షన్లు అందజేస్తున్న కార్పొరేటర్ ఆయేషా సుల్తానా


వన్‌టౌన్‌లో కొత్త పింఛను అందిస్తున్న కార్పొరేటర్ విజయనిర్మల


పోణంగిలో లబ్ధిదారుడుకు పింఛన్ అందిస్తున్న నాయకులు


గుడివాకలంకలో కొత్త ఫించన్లు అందుకున్న పేదలు

- అర్హులందరికీ పింఛన్ల మంజూరు
- ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: సమాజంలో పేదలందరికీ మేలు చేయాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లను ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాని చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలోనూ లేనివిధంగా వివక్షతకు తావులేకుండా అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ ఒక్క నెలలోనే ఏలూరు నియోజకవర్గంలో సుమారుగా 1,658 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయని వివరించారు. ఏలూరులో ప్రతి నెలా సుమారుగా 29 వేల మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేస్తున్నట్టు చెప్పారు. గతంలో టీడీపీ హయాంలో సామాజిక పెన్షన్ల కోసం కాళ్లు అరిగేలా వృద్ధులు తిరిగేవారని, నేడు వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్లతో ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారుజామునుంచే లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు. అర్హత ఉండి ఏదైనా సాంకేతిక కారణంతో పథకాలు అందకుంటే అలాంటి సమస్యలను సరిచేస్తూ పథకాలను అందించేలా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజలకు మంచి చేస్తోన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, ఎన్ సుధీర్‌బాబు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని సారథ్యంలో ప్రతి పేదవానికీ వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరు చేస్తున్నామని ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్ తెలిపారు. ఏలూరు రాణినగర్ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన పెన్షన్లను వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
- ఆదరణలేని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉంటూ ఎమ్మెల్యే నాని నాయకత్వంలో వైఎస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా పలువురికి కొత్త పింఛన్లను 46వ డివిజన్ కార్పొరేటర్ ఆయేషా సుల్తానా, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు రియాజ్ ఆలీఖాన్ అందజేశారు. అర్హులందరికీ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో ఉన్నామని వారు చెప్పారు.
- ఏలూరు వన్‌టౌన్ 16వ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే నాని ఆదేశాలతో పలువురు వృద్ధులకు కొత్తగా మంజూరైన పెన్షన్లను డివిజన్ కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పారు.

అర్హులందరికీ పథకాల వర్తింపు

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని ఏఎంసీ వైస్ చైర్మన్ కంచెన రామకృష్ణ అన్నారు. బుధవారం పోణంగి సచివాలయంలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందుకోని పేదవాడు లేడన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు ఉన్నత వర్గాల్లో పేదలకు సైతం పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని రామకృష్ణ అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు దారపు తేజ మాట్లాడుతూ 14వ డివిజన్‌లో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని సహకారంతో పోణంగి అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

లంకగ్రామాల్లో కొత్త పింఛన్ల సంబరం

ఏలూరు మండలం కొల్లేరు గ్రామాల్లో కొత్త పింఛన్ లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయడంతో కొల్లేరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు గుడివాకలంక గ్రామంలో మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు ఆధ్వర్యంలో పేదలకు కొత్త పింఛన్లు అందజేశారు. గతంలో మాదిరిగా కొత్త పింఛన్ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన పనిలేదన్నారు.

క్లుప్తంగా

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శాంతారత్నం

పెదవేగి : పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూపర్‌వైజర్ శాంతారత్నం అన్నారు. పెదవేగి మండలం అమ్మపాలెంలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పెదపాడు సహకారంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తయారు చేసుకునే విధానాలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణులకు, బాలింతలకు వివరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పెదపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ కె. శాంతరత్నం పలు అంశాలను వివరించారు. మెడికల్ ప్రైమరీ హెల్త్ ఆఫీసర్ ఎం కృష్ణవేణి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి ఏసు మరియమ్మ, జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవిబాబు, అంగన్‌వాడి సిబ్బంది ఎం రంగమ్మ, ఎస్ సుజన, ఆశా వర్కర్స్ ఎంఎంఎల్‌హెచ్‌పీ కే సౌజన్య పాల్గొన్నారు.

7వేల ఎకరాల ఈ-క్రాప్ నమోదు

దెందులూరు: మండలంలో 20 గ్రామ సచివాలయాల పరిధిలో 7 వేల ఎకరాల్లో పంటల ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసినట్టు దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దెందులూరు మండలంలో 15 వేల ఎకరాల్లో పంటల ఈ-క్రాప్ నమోదు చేయాల్సి ఉందని, అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది చురుగ్గా ఈ-క్రాప్ నమోదు చేస్తున్నారని ఈ నెలాఖారు లోపు 2 వేల ఎకరాల నమోదు కార్యక్రమం పూర్తి చేస్తామని వివరించారు. వ్యవసాయశాఖ సిబ్బంది నమోదుకు వచ్చినప్పుడు భూయజమానులైన రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

నాడు-నేడుపై సమీక్ష

దెందులూరు: ప్రభుత్వ ఆదేశాలు, ప్రాధాన్యత, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేసి, నాడు-నేడు మన బడి పనులు సకాలంలో పూర్తి చేయాలని దెందులూరు మండల విద్యాశాఖాధికారులు అన్నమ్మ, ప్రసాద్ అన్నారు. బుధవారం దెందులూరు ఎంఆర్‌సీ కార్యాలయంలో మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఘనంగా జీ 20 వేడుకలు

దెందులూరు: బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో కరస్పాండెంట్ సుగ్గిశెట్టి సూకరాజు ఆధ్వర్యంలో బుధవారం జీ 20 వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థులు జీ 20 సభ్య దేశాల జాతీయ పతాకాల పోస్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఒకే కుటుంబం- ఒకే భూమి- ఒకే భవిష్యత్తుతో పాటు ప్రతి ఒక్కరూ ఆదరణ, ప్రేమ, సేవాభావంతో జీవించాలని జీ 20 సమావేశం నినాదంపై కరస్పాండెంట్ సూకరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ప్రమోషన్స్ కల్పించాలి


నగర కమిషనర్‌ను కలిసిన డ్రైవర్ల సంఘం నాయకులు

ఏలూరు రూరల్: అర్హత ఉన్న ప్రభుత్వ వాహనాల డ్రైవర్లకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు కోరారు. బుధవారం ఆయన ఏలూరు నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణను కలిసి పుష్పగుచ్ఛం అందించి, డ్రైవర్ల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా కార్పొరేషన్‌లో పని చేస్తున్న పలువురు డ్రైవర్లకు ప్రమోషన్ పొందే అర్హత ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వీరిని గుర్తించి ప్రమోషన్స్ కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అనేక జిల్లాల్లో డ్రైవర్లు హెల్త్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్ అందుకున్నారని కమిషనర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ నిబంధనలు పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు దత్తి వేణుగోపాలస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి తుంపాల సత్యనారాయణ, పట్నాల సూకరాజు, చవిటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు సేవ అభినందనీయం

ఏలూరు రూరల్: దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయమని ఏలూరు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జీసీహెచ్ ప్రభాకర్ అన్నారు. బుధవారం దొండపాడులో ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ అవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సొసైటీ 35 ఏళ్లుగా వందలాది దివ్యాంగులకు సేవలు అందించి రాష్ట్రపతులు అబ్దుల్ కలాం, రామ్‌నాథ్ కోవింద్ నుంచి అవార్డులు అందుకోవడం గొప్ప విషయమని అన్నారు. సంస్థ కో ఆర్డినేటర్ డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 14 ప్రాజెక్టుల ద్వారా దివ్యాంగులకు డీఎడ్ ద్వారా ప్రత్యేక విద్య, కృత్రిమ అవయవాలు పంపిణీ, ఆడియోలజీ, స్పీచ్ థెరిపీ తదితర సేవలు ఉన్నాయన్నారు.

నగరంలో చవితి సందడి

వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయంగా ప్రతిమలు


క్రేన్ సాయంతో దిగుమతి చేస్తున్న గణపతి విగ్రహం


వివిధ ఆకృతుల్లో విక్రయానికి సిద్ధం చేసిన వినాయక ప్రతిమలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు నగరంలో వినాయక చవితి సందడి ప్రారంభమైంది. ఈ నెల 18న వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో పేటకి ఒక గణపతి నవరాత్రి పందిరి కనిపించేది. ఈ ఏడాది ప్రతి వీధిలోనూ, కొన్ని ప్రాంతాల్లో ఒకే వీధిలో రెండు పందిళ్లు వేసి నవరాత్రి మహోత్సవాలు నిర్వహణకు యువత ఉత్సాహం చూపుతున్నారు. నగరంలో రాజస్థానీ కళాకారులు గత 25 ఏళ్లుగా వినాయక ప్రతిమలను తయారు చేస్తుంటారు. వీరికి పోటీగా కొందరు వ్యాపారులు విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ నుంచి సైతం విగ్రహాలను దిగుమతి చేసుకొంటున్నారు. నరసింహారావు పేట, వసంత మహల్, ఒన్‌టౌన్ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను విక్రయించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయంగా..

గతేడాదికంటే భిన్నమైన రూపాల్లో రూపొందించిన విగ్రహాలను నగరానికి తీసుకొస్తున్నారు. నగరంలో సుమారు రెండు దశాబ్దాలుగా కొన్ని ఉత్సవ కమిటీలు భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ ఏడాది కూడా కుండీ సెంటర్, పేరయ్య కోనేరు ప్రాంతం, ఒన్‌టౌన్‌లోని ఎస్ఎస్ కూరగాయల వర్తక సంఘం భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నాయి. విగ్రహాలకే సుమారు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలు కేటాయిస్తున్నట్టు చెబుతున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్రతిమలకే మొగ్గు

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నప్పటికీ ఉత్సవ కమిటీలు మాత్రం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకే మొగ్గు చూపుతున్నాయి. పీఓపీతో రూపొందించిన విగ్రహాలు మాత్రమే ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో వాటినే ఏర్పాటు చేయడానికి ముందుకొస్తున్నారు. అక్కడక్కడా మట్టి విగ్రహాలను ఇప్పటికే ఏర్పాటు చేసిన వేదికలపై నిపుణులైన కళాకారులతో రూపొందిస్తున్నప్పటికీ 95 శాతం మంది మాత్రం పీఓపీ విగ్రహాలను కొనుగోలు చేసుకుంటున్నారు.

ఉత్కంఠభరితంగా క్రీడాపోటీలు



కొప్పాక ఉన్నత పాఠశాల్లో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం శైలజ, బాలురతో కలిసి కబడ్డీ ఆడుతున్న ఎంఈఓ

పెదవేగి: మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. రెండు రోజులుగా మండల స్థాయిలో నిర్వహిస్తున్న అండర్ 14, 17 ఆటల పోటీల ఎంపికలు కోలాహలంగా ముగిశాయి. బుధవారం పెదవేగి మండలం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎస్‌జీఎఫ్ మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 15 ఉన్నత పాఠశాలల నుంచి 350 విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి సీహెచ్ బుద్ధవాస్ పాల్గొని మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శైలజ అధ్యక్షత వహించారు. అనంతరం ఎంఈఓ, హెచ్‌ఎంలు విద్యార్థులతో కలిసి కాసేపు పలు రకాల ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ పెదవేగి మండల ఇన్‌చార్జ్ ఎం శ్రీనివాసరావు, పీడీలు కె జయరాజు, ఎం మల్లికార్జునరావు, సఫీ, పీఈటీ పి గురుమూర్తి, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలస్థాయి స్కూల్ గేమ్స్

దెందులూరు: దెందులూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ గురువారం ప్రారంభమవుతాయని ఫెడరేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం.కృష్ణారావు, దెందులూరు మండల కోఆర్డినేటర్ జక్కుల సురేష్ కుమార్ అన్నారు. బుధవారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ దెందులూరు మండల శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిడ్, బాల్‌బ్యాడ్మింటన్, అథ్లెటిక్, త్రోబాల్, యోగా ఆటల్లో ఎంపిక జరుగుతుందన్నారు. బాలురు బాలికల అండర్-14,17 విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. గురు, శుక్రవారాల్లో కొవ్వలి ఉన్నత పాఠశాలలో ఎంపికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల కోఆర్డినేటర్ జక్కుల సురేష్ కుమార్ అన్నారు.

క్రీడాస్ఫూర్తి చాటాలి

ఉంగుటూరు: విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాలని కైకరం హైస్కూలు హెచ్ఎం ప్రసాదరావు అన్నారు. బుధవారం కైకరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి ఆటలు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ జయాపజయాలను సమానంగా చూడాలని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందవచ్చని అన్నారు. పోటీల ప్రారంభోత్సవంలో ఒలింపిక్ అసోషియన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. 200 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, త్రో బాల్ షాట్‌పుట్, బాలురు, బాలికలు విభాగంలో అండర్ 14, అండర్ 17, కేటగిరిల్లో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మండల కోఆర్డినేటర్ ఎంబీఎల్ నారాయణ, మండలంలోని పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు

భీమడోలు: భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండలస్థాయి ఆటల పోటీలు బుధవారంతో ముగిసాయి. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో వివిధ నిర్వహించిన క్రీడాపోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లోని 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల చైర్మన్, హెచ్ఎం బి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. మండల కోఆర్డినేటర్ వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల పీడీలు ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు ఉల్లాసంగా సాగాయి. పరుగు పందెం, అథ్లెటిక్స్, ఖోఖో, టెన్నీకాయిట్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పీడీలు డి.శంకర్, ఎం.ప్రసాద్, పి.కృష్ణారావు, టి.రాహుల్, కె.ప్రమీలారాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో పంటలకు మేలు


భోగాపురం వద్ద లింగాకర్షక బుట్టలతో రైతులు

పెదవేగి : ప్రకృతి వ్యవసాయంలో కాండం తొలుచు పురుగులను రెక్కల పురుగులను నివారించడంలో లింగాకర్షణ బుట్టలు ఎంతగానో ఉపకరిస్తాయని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు ఎస్‌డీఏ సరోజిని తెలిపారు. బుధవారం పెదవేగి మండలం భోగాపురంలో సామూహికంగా రైతులతో మాట్లాడి లింగాకర్షణ బుట్టలు, ఎల్లో ప్లేట్స్ పొలాల్లో ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాకర్షణ బుట్టల్లోని ఎర మగ రెక్కల పురుగులను, కాండం తొలుచు పురుగులను నివారిస్తుందని చెప్పారు. దీని వల్ల సంయోగ క్రియ ఆగిపోయి పురుగుల శాతం తగ్గిపోతుందని చెప్పారు. ఎల్లో ప్లేట్ల వల్ల దానికి అంటుకున్న దోమలు, పురుగులను గమనించి తగు జాగ్రత్తలను తీసుకోవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం 52వ యూనిట్ ఇన్‌చార్జ్ సరోజిని, ఐసీఆర్‌పీ సత్తిబాబు, రంగారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	32
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	37
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	22
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	29

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	22
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	31
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	32
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	18	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	40-70
వంకాయలు (కాంతులు)	36	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	42	ముల్లక్కాడలు	05-08
బెండకాయలు	18	కంద	40
పచ్చిమిర్చి	40	బీట్‌రూట్	36
కాకర కాయలు	20-24	కీరా దోస	50
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	90
క్యాబేజీ	24	అల్లం	110-200
క్యారెట్	36	కొత్తిమీర (కట్ట)	30
దొండకాయలు	16	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	30	తోటకూర	10
గోరుచిక్కుడు	30	గోంగూర	06
దోసకాయలు	26-32	పుదీనా	05
ఆనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	68
పొట్లకాయ(1)	20-25	చిలకదదుంప	50
		నిమ్మకాయలు (డజను)	--